# కీర్తన 150

యెహోవాను స్తుతించుడి, ఆయన పరిశుద్ధాలయమునందు
దేవుని స్తుతించుడి. ఆయన బలము ప్రసిద్ధి చేయు ఆకాశవిశాలమందు ఆయనను స్తుతించుడి
2 ఆయన పరాక్రమ కార్యములనుబట్టి, ఆయనను స్తుతించుడి. ఆయన మహా ప్రభావమునుబట్టి
ఆయనను స్తుతించుడి
3 బూరధ్వనితో ఆయనను స్తుతించుడి. స్వరమండలముతోను సితారాతోను ఆయనను స్తుతించుడి
4 తంబురతోను నాట్యముతోను, ఆయనను స్తుతించుడి. తంతివాద్యములతోను పిల్లనగ్రోవితోను
ఆయనను స్తుతించుడి
5 మ్రోగు తాళములతో, ఆయనను స్తుతించుడి. గంభీరధ్వనిగల తాళములతో ఆయనను స్తుతించుడి
6 సకలప్రాణులు యెహోవాను స్తుతించుదురు గాక. యెహోవాను స్తుతించుడి

# Psalm 150

1 Praise ye the LORD. Praise God in his sanctuary: praise him in the firmament of his power.

2 Praise him for his mighty acts: praise him according to his excellent greatness.

3 Praise him with the sound of the trumpet: praise him with the psaltery and harp.

4 Praise him with the timbrel and dance: praise him with stringed instruments and organs.

5 Praise him upon the loud cymbals: praise him upon the high sounding cymbals.

6 Let every thing that hath breath praise the LORD. Praise ye the LORD.